www.aksharadarbar.com
సోమవారం 13, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :85 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

అసెంబ్లీ ఎన్నికల కన్నా ఎక్కువ ఓట్లు వస్తాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 33.5 శాతం ఓట్లు వచ్చాయి, ఈ లోకసభ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులతో కలిసి కొడంగల్ వచ్చిన సీఎం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఈ ఎన్నికలు కాంగ్రెస్ వందరోజుల పాలనకు రెఫరెండం అన్నారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోడీ పాలనకు రెఫరెండం అని చెబుతోందని తెలిపారు. - అక్షర దర్బార్, కొడంగల్

02

ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం నాలుగో విడత ఎన్నికల పోలింగ్ జరిగింది. ఉదయం మందకొడిగా ప్రారంభమై పుంజుకుంది. ఉదయం7గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో 4గంటలకే పోలింగ్ ముగిసింది. రాష్ట్రంలో 17లోకసభ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆసెంబ్లీ ఉప ఎన్నిక జరిగింది. నగరాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. రాష్ట్రంలోని 5పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సాయంత్రం 4గంటలకే ముగిసింది. బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూరు, సిర్పూరు, అసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, పినపాక నియోజకవర్గాల్లో 4గంటలకే పోలింగ్ సమాప్తం అయింది. 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో 6గంటల వరకు పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం 1 గంట వరకు 40.38 శాతం పోలింగ్ నమోదు కాగా.. 3 గంటల వరకు మొత్తం తెలంగాణలో 52.34 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే సాయంత్రం 5 గంటలకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగియడంతో నిర్ణీత సమయంలోపు క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు. వృద్ధులు, వికలాంగులను ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రానికి తరలించారు. చెదురుమదురు సంఘటనలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. –అక్షర దర్బార్, నెట్ వర్క్

- మందకొడిగా మొదలై పుంజుకున్న పోలింగ్
- నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 4గంటలకే క్లోజ్
- మిగతా చోట్ల 6గంటల వరకు కొనసాగిన పోలింగ్
- ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్న వీఐపీలు
- వరంగల్ పార్లమెంటు స్థానంలో 'స్టేషన్'లో అత్యధిక పోలింగ్
- ప్రత్యేక వాహనాల్లో దివ్యాంగులు, వృద్ధుల తరలింపు
- ఆకట్టుకున్న యూత్, మహిళ, మోడల్ పీఎస్ లు
- కౌంటింగ్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు

- లోపలి పేజీల్లో

మొబైల్ టిఫిన్ సెంటర్ పై దూసుకెళ్లిన బస్సు

అక్కడికక్కడే ముగ్గురు మృతి

నేషనల్ హైవే పై ఘోర ప్రమాదం

02

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం జరిగిన ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడ్డారు. ఈ ప్రమాదం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలో జరిగింది. హెచ్ పీ పెట్రోల్ బంక్ సమీపంలో మొబైల్ టిఫిన్ సెంటర్ ను అతివేగంతో ఆర్టీసీ గరుడ బస్సు ఢీ కొట్టింది. అక్కడ టిఫిన్ చేస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా ఒక మహిళ, బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా చికత్స పొందుతున్నారు. – అక్షర దర్బార్, జనగామ

నాగారంలో ఘర్షణ

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట

03

డబ్బుతో పట్టుబడిన డిప్యూటీ మేయర్ భర్త

02

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఈవీఎంలలో.. అభ్యర్థుల భవితవ్యం

- పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతం
- మందకొడిగా మొదలై పుంజుకున్న పోలింగ్
- నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 4గంటలకే క్లోజ్
- మిగితా నియోజకవర్గాల్లో 6గంటల వరకు కొనసాగిన పోలింగ్
- ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్న వీఐపీలు
- వరంగల్ పార్లమెంటు స్థానంలో 'స్టేషన్'లో అత్యధిక పోలింగ్
- ప్రత్యేక వాహనాల్లో దివ్యాంగులు, వృద్ధుల తరలింపు
- ఆకట్టుకున్న యూత్, మహిళ, మోడల్ పీఎస్ లు
- కౌంటింగ్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు



అక్షర దర్బార్,వరంగల్ ప్రతినిధి :

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం నాలుగో విడత ఎన్నికల పోలింగ్ జరిగింది. ఉదయం మందకొడిగా ప్రారంభమై పుంజుకుంది. ఉదయం7గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో 4గంటలకే పోలింగ్ ముగిసింది . రాష్ట్రంలో 17లోకసభ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక జరిగింది. నగరాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. రాష్ట్రంలోని 5పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సాయంత్రం 4గంటలకే ముగిసింది. బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూరు, సిర్పూరు, అసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గాల్లో 4గంటలకే పోలింగ్ సమాప్తం అయింది. 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో 6గంటల వరకు పోలింగ్ జరిగింది. పోలింగ్. మధ్యాహ్నం 1 గంట వరకు 40. 38 శాతం పోలింగ్ నమోదు కాగా.. 3 గంటల వరకు మొత్తం తెలంగాణలో 52.34 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే సాయంత్రం 5 గంటలకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగియడంతో నిర్ణీత సమయంలోపు క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు. వృద్ధులు, వికలాంగులను ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రానికి తరలించారు. చెదురు ముదురు సంఘటనలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

రాష్ట్రంలో ఒకటి, రెండు చిన్న, చిన్న ఘటనలు మినహా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటింగ్లో యువత, పలువురు సినీ, రాజకీయ, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. రాష్ట్రంలో ఒకటి, రెండు ఘటనలు మినహా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ప్రజలు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజకీయ, సినీ, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు ఉదయమే ఓట్లు వేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దంపతులు సిద్దిపేట జిల్లా చింతమడకలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిరలో, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గొల్లగూడెంలో, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణపురంలో ఓటేశారు. హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ఆర్టీసీ బస్సులో వెళ్లి ఓటు వేశారు. జగ్గన్నపేటలో మంత్రి సీతక్క, నల్గొండలో కోమటి రెడ్డి వెంకటరెడ్డి, కోదాడలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ఓటు వేశారు. జోగిపేటలో మంత్రి దామోదర రాజనర్సింహ, వరంగల్ వంచనగిరిలోమంత్రి కొండా సురేఖ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బంజారాహిల్స్ నందినగర్‌లో మాజీ మంత్రి కేటీఆర్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. బర్కత్‌పురాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎస్సార్ నగర్‌లో మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, సికింద్రాబాద్ రామ్‌నగర్‌లో హర్యాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఓటు వేశారు. వట్టపల్లి జైన్‌హిల్స్‌లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మాజీ మంత్రులు, ప్రధాన పార్టీల అభ్యర్థులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ముగిసిన 4 విడత పోలింగ్

దేశ వ్యాప్తంగా నాలుగో విడత లోక్ సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ముగిసింది. ఫోర్త్ ఫేజ్లో దేశంలోని 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 96 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. పోలింగ్ కు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ బూత్ ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా భారీగా భద్రత బలగాలు మోహరించాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలను రంగంలోకి దిగాయి. నాలుగో దశలో భాగంగా తెలంగాణలో 17, ఏపీలో 25, యూపీలో 13, బిహార్ లో 5, ఝార్ఖండ్ లో 4, మధ్యప్రదేశ్ లో 8, మహారాష్ట్రలో 11, ఒడిశాలో 4, బెంగాల్లో 8, జమ్ము కశ్మీర్లోని (శ్రీనగర్) 1 స్థానానికి పోలింగ్ జరిగింది. ఫోర్త్ ఫేజ్ లో ఎన్నికలు జరిగిన 96 స్థానాలకు 1,717 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

ఓటేసేందుకు 16 కి.మీ నడక..

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఓ వజ్రాయుధం లాటింది. తమ భవిష్యత్తును నిర్ణయించే ఓటు హక్కును వినియోగించుకునేందుకు కొంత మంది బద్ధకిస్తుంటే ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామస్తులు మాత్రం 16 కిలో మీటర్లు అటవీ గుండా కాలినడకన ప్రయాణించి ఓటు వేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో పోలింగ్ బూత్ లేకపోవడంతో వారి ఓట్లు వాజేడులోని పోలింగ్ కేంద్రంలో గ్రామస్తులు ఓటు వేశారు.

కరెంట్ లేదని ఓటింగుకు దూరంగా చెంచులు..

మూడు రోజులుగా కరెంటు లేకపోవడంతో ఓట్లు వేయకుండా ఓటర్లు ధర్నా చేపట్టిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది . నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం అమరగిరి చెంచు గూడెం చెంచులు ఓట్లు వేయకుండా ఎన్నికలను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. గత మూడు రోజుల నుంచి కరెంట్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఫైర్ అయ్యారు. చెంచులమని మమ్ములను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం, మంచినీటి వసతి, రేషన్ కార్డుల లాంటి సమస్యలు ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. చెంచుల ఆందోళనతో హుటాహుటిన విద్యుత్ అధికారులు చెంచు గూడెంకు చేరుకున్నారు.

అసెంబ్లీ ఎన్నికల కన్నా ఎక్కువ ఓట్లు వస్తాయి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, కొడంగ : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 33.5 శాతం ఓట్లు వచ్చాయి, ఈ లోకసభ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులతో కలిసి కొడంగల్ వచ్చిన సీఎం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఈ ఎన్నికలు కాంగ్రెస్ వందరోజుల పాలనకు రెఫరెండం అన్నారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందని తెలిపారు. సెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయి, ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలని దుయ్యబట్టారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జోస్యం చెప్పారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏ కు మద్దతు ఇవ్వడానికి దేశంలో ఎవరూ సిద్ధంగా లేరని విమర్శించారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోంది.. 400 సీట్లు ఎట్లా సాధ్యమని ప్రశ్నించారు. 13 ఏళ్లు సీఎంగా , 10ఏళ్లు పీఎంగా పని చేసిన మోడీ.. మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని విమర్శించార. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవు, సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని గుర్తుచేశారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని ప్రశ్నించారు. దేశ ప్రజలకు ప్రధాని మాయమాటలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇండియా కూటమి పేరుతో మేం ప్రజలను ఓట్లు అడుగుతుంటే... మోడీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని ఎద్దేవా చేశారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. దేశంలో మోడీ వ్యతిరేక వేవ్ నడుస్తోందని తెలిపారు. మోడీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. నవనీత్ కౌర్ 15సెకన్ల కామెంట్స్ పై చర్యలు లేవన్నారు. బీజేపీ నేతలపై విచారణ ఏజెన్సీ కంప్లైంట్ చేయదు, కానీ ఒక వీడియో వైరల్ కేసులో మాపై విచారణ ఏజెన్సీ రంగంలోకి దిగిందని విమర్శించారు. ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నానరు. కాంగ్రెస్ కు ఆదానీ, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోడీని ఒక్కటే అడుగుతున్నా.. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించండి.. మోడీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. రైతు భరోసా ఎలా ఇచ్చామో.. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని మరోసారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులు గుజరాత్ కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ పై సానుభూతి ఉంది.. మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ కూడా కేఏ పాల్ లాగే మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

డబ్బుతో పట్టుబడిన డిప్యూటీ మేయర్ భర్త

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ భర్త బీఆర్ఎస్ నేత మసూద్ పోలింగ్ రోజు డబ్బుతో పట్టుబడ్డారు. దీంతో ఆయనను మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మసూద్ ను బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు కలవడం చర్చనీయాంశమైంది.

బస్సు ఢీ కొని ముగ్గురి మృతి

వరంగల్- హైదరాబాద్ హైవేలో ఘటన

అక్షర దర్బార్, జనగామ: వరంగల్– హైదరాబాద్ జాతీయ రహదారిపై సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. రఘునాథపల్లి సమీపంలోని హెచ్ పీ పెట్రోల్ బంక్ సమీపంలో మొబైల్ టిఫిన్ సెంటర్ ను ఆర్టీసీ గరుడ బస్సు అతివేగంతో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో టిఫిన్ చేస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా ఒక మహిళ, బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు.

నర్సంపేటలో ఓటు వేసేందుకు బారులు జరిగిన మహిళా ఓటర్లు

నర్సంపేటలో ఓటు వేసిన యువతి యువకులు

వీల్ చైర్ లో వచ్చి ఓటు వేస్తున్న వృద్ధురాలు

పరకాలలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఓటెత్తిన పల్లెలు..

- ప్రశాంతంగా ముగిసిన లోకసభ పోలింగ్..
- ఓటేసేందుకు బారులు తీరిన ప్రజలు
- ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు
- పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు..
- పరకాలలో మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల తోపులాట
- పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్ రూంకు ఈవీఎంల తరలింపు
- భూపాలపల్లిలో పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంతో పాటు, ఘణపురం, రేగొండ, చిట్యాలలోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఎస్పీ కిరణ్ ఖరే సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాల్లో భద్రత బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

నర్సంపేటలో ప్రశాంతంగా పోలింగ్

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేటలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధి నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 73.01 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

భూపాలపల్లిలో 65 శాతం పోలింగ్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి నియోజకవర్గంలో 65 శాతం పోలింగ్ నమోదైనట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన జిల్లాలో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 62 శాతం పోలింగ్ నమోదు కాగా ఈసారి 65 శాతం నమోదు అయినట్లు తెలిపారు. మూడు శాతం ఓటింగ్ పెరిగినట్లు తెలిపారు.

ప్రజలంతా కాంగ్రెస్ వైపే..

ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్

అక్షర దర్బార్, నర్సంపేట : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారని మహబూబా బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరికే బలరాం నాయక్ అన్నారు. సోమవారం నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి, ము తోజీపేట, నర్సంపేట, బుధరావుపేట, మంగళవారిపేట పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలిం చారు. ఆయనవెంట నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్రావు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, నర్సంపేట మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు అఖిల్ ఉన్నారు.

పరకాలలో ఓటు వేసిన చల్లా దంపతులు..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని, వరంగల్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు ఖాయమని ఆశాభావం తెలిపారు.

ఓటేసిన మంత్రి సీతక్క

అక్షర దర్బార్, ములుగు : ములుగు నియోజకవర్గం జగ్గ న్నపేట గ్రామంలో మంత్రి సీతక్క ఓటు హక్కును విని యోగించుకున్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ ప్రసాదించిన ఓటు హక్కును ప్రజలందరూ ఉపయోగించుకొని భారత దేశ ఔన్నత్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు.

అమీనాబాద్ లో ఓటు వేసిన ఎమ్మెల్యే దొంతి దంపతులు

అక్షర దర్బార్, చెన్నారావుపేట : పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి–శాలిని రెడ్డి దంపతులు తన స్వగ్రామమైన అమీనాబాద్ గ్రామంలో ఓటు వేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

మొరాయించిన ఈవీఎం..

35 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైన ఎన్నిక.

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని మేదర వాడ 55వ బూత్ లో ఈవీఎం మొరాయించింది. ఉదయం 7 గంటలకు ఈవీఎం మొరాయించడంతో ఓటర్లు క్యూలైనులో నిలబడి వేచి చూడాల్సి వచ్చింది. వెంటనే ఎన్నికల అధికారులు అప్రమత్తమై ఈవీఎం మిషన్ మరమ్మతులు చేసి 7:35 గంటలకు ఓటింగు ప్రారంభించారు.

బుద్దారంలో ఓటేసిన ఎమ్మెల్యే జీఎస్ఆర్ దంపతులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆయన సతీమణి గండ్ర పద్మతో కలిసి స్వగ్రామమైన బుద్దారం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ప్రజలంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా విని యోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ధన్వాడ లో ఓటేసిన మంత్రి శ్రీధర్ బాబు

అక్షర దర్బార్, మల్హర్ : కాటారం మండలం ధన్వాడ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓటు హక్కు వినియోగించుకు న్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

సజావుగా సాగిన ఎన్నికలు..

అక్షర్ దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణం, నడికూడ, పరకాల రూరల్ గ్రామాల్లో చెదురు ముదురు ఘటనలు మినహా ఎన్నికలు సజావుగా సాగాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటును వినియోగించుకు న్నారు. పోలింగ్ కేంద్రంలో వికలాంగులు, వృద్ధుల కోసం వీల్ చైర్లు, పోలింగ్ కేంద్రం వద్దకు వాహనాలను అనుమతించి వారి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీసులు సహకరించారు. పరకాల మండలం నాగారం గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట జరగగా పోలీసులు అదుపు చేశారు. సాయంత్రం బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు.

ఓటేసిన ప్రముఖులు